# ఎన్నికలకు అన్ని ఏర్పాట్లు పూర్తి

- ఇప్పటి వరకు రూ. 43.62 కోట్లు స్వాధీనం
- మేడ్చల్ జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ గౌతమ్



వీడియో కాన్ఫరెన్స్‌లో పాల్గొన్న కలెక్టర్ గౌతమ్

మేడ్చల్, నవంబర్6 (నమస్తే తెలంగాణ) : మేడ్చల్-మల్కాజిగిరి జిల్లా వ్యాప్తంగా ఎన్నికలకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేసినట్లు మేడ్చల్-మల్కాజిగిరి జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ గౌతమ్ వెల్లడించారు. కేంద్ర ఎన్నికల సంఘం నుంచి వచ్చిన వ్యయ నియంత్రణ బృందంకు నేతృత్వం వహిస్తున్న డిప్యూటీ ఎలక్షన్ కమిషనర్ ఎస్‌హెచ్. అజయ్ బదూ, రాష్ట్ర ఎన్నికల ప్రధాన అధికారి వికాస్ రాజ్, ఉన్నతాధికారులతో సోమవారం హైదరాబాద్‌లోని ఎన్నికల కమిషన్ కార్యాలయం నుంచి నిర్వహించిన వీడియో కాన్ఫిరెన్స్‌లో కలెక్టర్ గౌతమ్ మాట్లాడుతూ ఎన్నికల కమిషన్ సూచనలు పాటించి పకడ్బందీ ఏర్పాట్లు చేశామన్నారు.

### రూ. 43. 62 కోట్లు స్వాధీనం

జిల్లా వ్యాప్తంగా ఎన్నికల కోడ్ ప్రారంభమైన నాటి నుంచి ఇప్పటి వరకు రూ. 43,62,23,331 కోట్ల నగదు, బంగారు ఆభరణాలను సీజ్ చేసినట్లు కలెక్టర్ గౌతమ్ వెల్లడించారు. ఇందులో రూ. 18,95,31,161 నగదు కాగా రూ. 24, 66,92,170 కోట్ల విలువ గల బంగారు ఆభరణాలను సీజ్ చేసినట్లు వివరించారు. పట్టుబడిన నగదులో సరైన ఆధారలు చూయించిన వారికి రూ. 8,69,30,114 కోట్ల నగదును తిరిగి అప్పగించనట్లు తెలిపారు. 1,24,098 లీటర్ల మద్యం స్వాధీనం చేసుకుని 645 కేసులను నమోదు చేసి 321 మందిని అరెస్టు చేసినట్లు కలెక్టర్ పేర్కొన్నారు. ఈ వీడియో కాన్ఫరెన్స్‌లో జిల్లా అదనపు కలెక్టర్ విజయేందర్‌రెడ్డి, డీఆర్వో హరిప్రియ, ఎన్నికల అధికారులు శ్రీనివాసమూర్తి, నర్సింహ, కృష్ణారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

### రాజకీయ పార్టీల ప్రకటనలకు ఎంసీఎంసీ కమిటీ అనుమతులు తప్పనిసరి

సిటీబ్యూరో, నవంబరు 6 (నమస్తే తెలంగాణ ) : రాజకీయ ప్రకటనకు ఎంసీఎంసీ (మీడియా సర్టిఫికేషన్ అండ్ మానిటరింగ్) కమిటీ అనుమతులు తప్పనిసరి అని ఎన్నికల అధికారి రోనాల్డ్‌రోస్ తెలిపారు. ప్రింట్, ఎలక్ట్రానిక్ మీడియాలో ప్రకటనలు, ఆడియో, వీడియో, డిస్‌ప్లే, వాహనాలు ఎఫ్‌ఎం రేడియాలో ప్రకటనలు, బల్క్ ఎస్‌ఎంఎస్‌లు, వీడియో మెసేజ్‌లు, సినీమా థియేటర్లలో ప్రకటనలు, కరపత్రాల ప్రింటింగ్ అనుమతులను ఎంసీఎంసీ కమిటీ ద్వారా తీసుకోవాలని అధికారులు తెలిపారు. జీహెచ్‌ఎంసీ ప్రధాన కార్యాలయంలో సీపీఆర్వో , ఎంసీఎంసీ కమిటీ ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ప్రింటింగ్ ప్రెస్‌లో ప్రింటింగ్ చేసిన కరపత్రాలపై పబ్లిషర్ పేరు, అడ్రస్, హ్యాండ్ బిల్ ఇతర పత్రాలు ముద్రించిన సందర్భంలో తప్పనిసరిగా ఎన్నికల ప్రవర్తన నియమావళి పాటించాలని చెప్పారు. జిల్లాలో ప్రింటర్స్ ఇతర జిల్లాలకు సంబంధించిన ప్రింటింగ్ చేసే అవకాశం ఉన్న నేపథ్యంలో సంబంధిత జిల్లా ఎంసీఎంసీ కమిటీ అనుమతి తీసుకోవాలని ఎన్నికల అధికారి సూచించారు.


"IN THE COURT OF THE HON'BLE X JUNIOR CIVIL JUDGE CITY CIVIL COURT, AT: HYDERABAD"
O.S No. 1659 OF 2022

**BETWEEN:**
Ishrat Khatun, represented by her SPA Holder, Hares Khan ...Plaintiff
AND
Shareefa Khatoon and others ...Defendants

To,
1. Layiq Ahmed Khan, S/o. Late Mahboob Khan, A/a. 54 years, Occ: Business, R/o. Asif Nagar Road, Feroz Gandhi Nagar, Indira Nagar, Asif Nagar, Hyderabad-500028. ...DEFENDANT NO. 2
2. Ahmadulla Khan, S/o. Late Mr. Mahboob Khan, A/a. 63 years, Occ: Business, R/o. H.No. 16-4-777/1, near TRS Office New Road, Chanchalguda, Hyderabad, Telangana. ...DEFENDANT NO. 4
3. Maqsood Ahmed Khan, S/o. Late Mahboob Khan, A/a. 58 years, Occ: Business, C/o. Golden Health Medical and General Stores, Opp. Officers Mess, Govt. Press Road, Malakpet, Hyderabad. ...DEFENDANT NO. 5
4. Naseer Ahmed Khan, S/o. Late Mahboob Khan, A/a. 53 years, Occ: Business, R/o. 1-5-236/1, Near Fish Market, Zamistanpur, Musheerabad, Hyderabad, Telangana. ...DEFENDANT NO. 6
5. Rafeeq Ahmed Khan, S/o. Late Mahboob Khan, A/a. 43 years, Occ: Business, R/o. H.No. 13-1-2333/22,Natraj Nagar, Tappa Chabutra, Karwan, Hyderabad. ...DEFENDANT NO. 7
6. Asifa Khatoon (Jawad) D/o. Late Mahboob Khan, A/a. 53 years, Occ: Housewife, R/o. Beside Reddy Community Hall Reddy Colony, Shamirpet, Medchal, Telangana-500010 ...DEFENDANT NO. 8

**NOTICE**

All and above concerned person are hereby informed that my client, Ishrat Khatun, W/o. Quddus Khan, aged about 59 years, Occupation: Household, R/o. Ahemad Colony, Old Jalna Tq. & District Jalna, Maharashtra, represented by her SPA Holder, Hares Khan, S/o. Quddus Khan, aged about 41years, Occupation: Business, R/o. Ahemad Colony, Old Jalna Tq. & District Jalna, Maharashtra, have filed O.S NO. 1659 OF 2022 IN THE COURT OF THE HON'BLE X JUNIOR CIVIL JUDGE, CITY CIVIL COURT, AT: HYDERABAD. The said Original Suit vide O.S NO. 1659 OF 2022 has been filed for partition and consequential relief of declaration of deed as null and void. The Hon'ble Court has directed issuance of notice to above defendants through paper publication and has posted the said matter to 15.11.2023. The above defendants are hereby given notice to appear before the above mentioned Hon'ble Court on 15.11.2023 at 10.30 am with the documentary evidence/ counter/ objections, failing which the matter would be decided according to law.

**M/S ASAD HUSSAIN**
ADVOCATE AND ASSOCIATES
O/A. 3-4-526/2, FIRST FLOOR,
OPPOSITE BANK OF BARODA,
BARKATPURA, HYDERABAD-500027.


### రైల్వే పెన్షనర్లకు మెరుగైన సదుపాయాలు

మారేడ్‌పల్లి, నవంబర్ 6 : సికింద్రాబాద్ రైల్ నిలయం అడిటోరియంలో సోమవారం జాతీయ అధ్యక్షులు సాగరం శ్రీధర్ ఆధ్వర్యంలో ఆల్ ఇండియా రిటైర్డ్ రైల్వేమెన్ ఫెడరేషన్ 58వ సర్వసభ్య సమావేశం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా దక్షిణ మధ్య రైల్వే ప్రిన్సిపల్ చీఫ్ పర్సనల్ అధికారి కిశోర్‌బాబు, ప్రిన్సిపల్ చీఫ్ మెడికల్ డైరెక్టర్ సీకే వెంకటేశ్వర్లు హాజరైయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రైల్వేలో పెన్షనర్ల సదుపాయాలకు తీసుకుంటున్న చర్యలను వివరించారు. పెన్షనర్ల సంక్షేమానికి ఆల్ ఇండియా రిటైర్డ్ రైల్వేమెన్ చేస్తున్న కృషి అభినందనీయమని కొనియాడారు. ఈ కార్యక్రమంలో ఫెడరేషన్ ప్రధాన కార్యదర్శి అత్తార్ సింగ్, కోశాధికారి ఎన్‌ఆర్‌సీ రాజు, ఫైనాన్స్ సెక్రటరీ గిరిజ, వర్కింగ్ ప్రెసిడెంట్ వి.సుంకప్ప, ఉపాధ్యక్షుడు హరిదాస్, నర్సింగ్‌రావు తదితరులు పాల్గొన్నారు.

### నగరంలో తైక్వాండో పోటీలు

హైదరాబాద్, ఆట ప్రతినిధి : హైదరాబాద్ వేదికగా డిసెంబర్ 19 నుంచి 21వ తేదీ వరకు తైక్వాండో ప్రీమియర్ లీగ్(టీపీఎల్) సీజన్-1 రెండో దశ పోటీలు జరుగనున్నాయి. తొలి అంచె పోటీలతో పోలిస్తే.. ఈ సారి డిసెంబర్ 31, 2006 లేదా అంతకంటే ముందు జన్మించిన వాళ్లు టోర్నీలో బరిలో దిగవచ్చని నిర్వాహకులు ప్రకటించారు. ఇనీల్ స్పోర్ట్స్, బ్లాక్‌బెల్ట్ వరల్డ్ తైక్వాండో కార్పొరేషన్ ఆధ్వర్యంలో జరుగుతున్న ఈ టోర్నీలో మొత్తం 12 ఫ్రాంచైజీలు పోటీపడుతున్నాయి. కుకివాన్ వరల్డ్ తైక్వాండో బ్లాక్‌బెల్ట్ సర్టిఫికేట్ కల్గిన ప్లేయర్లు టోర్నీలో పాల్గొనేందుకు అర్హులని టీపీఎల్ ఫౌండర్ గణేశ్ తెలిపారు. మంగళవారం జరిగిన మీడియా భేటీలో జయంత్‌రెడ్డి, నవనీత తదితరులు పాల్గొన్నారు.

### అథ్లెట్లకు అభినందనలు



ఇటీవల జరిగిన ఆసియా, పారా ఆసియా గేమ్స్‌లో పతకాలు సాధించిన యువ అథ్లెట్లు జ్యోతి(100మీ హర్డిల్స్), దీప్తి(400మీ)లను సోమవారం మాదాపూర్‌లో అభినందిస్తున్న దీపక్, సురేశ్. ఈ కార్యక్రమంలో జాతీయ జూనియర్ అథ్లెటిక్స్ చీఫ్ కోచ్ రమేశ్ పాల్గొన్నారు.

### మారిషస్ అధ్యక్షుడికి మన పుస్తకాలు



భాషా, సాంస్కృతిక శాఖ ముద్రించిన పుస్తకాలను మారిషస్ దేశ అధ్యక్షుడు పృథ్వీరాజ్ సింగ్ రూపన్‌కు అందజేస్తున్న సింగిడి సంస్థ అధ్యక్షుడు డీఆర్‌కే విశ్వకర్మ

– తెలుగు యూనివర్సిటీ, నవంబర్ 6



### స్వర్ణోత్సవాల లోగో ఆవిష్కరణ

ఉస్మానియా యూనివర్సిటీ బిజినెస్ మేనేజ్‌మెంట్ విభాగం స్వర్ణోత్సవాల లోగోను సోమవారం ఆవిష్కరిస్తున్న యూజీసీ చైర్మన్ ప్రొఫెసర్ జగదీశ్‌కుమార్, వీసీ ప్రొఫెసర్ రవీందర్, విభాగం హెడ్ ప్రొఫెసర్ శ్రీరాములు, డీన్ ప్రొఫెసర్ వెంకటయ్య, ప్రొఫెసర్ సుధ, ప్రొఫెసర్ సంపత్‌కుమార్, ప్రొఫెసర్ జహంగీర్, డాక్టర్ విద్యాసాగర్‌రావు, డాక్టర్ సమున్నత తదితరులు

– ఉస్మానియా యూనివర్సిటీ, నవంబర్ 6

### టీఎస్‌సెట్ ప్రాథమిక కీపై అభ్యంతరాల స్వీకరణ

ఉస్మానియా యూనివర్సిటీ, నవంబర్ 6 : రాష్ట్రవ్యాప్తంగా అసిస్టెంట్ ప్రొఫెసర్, లెక్చరర్ పోస్టులకు అర్హత సాధించేందుకు నిర్వహించే టీఎస్ సెట్ – 2023 పరీక్ష ప్రశ్నాపత్రం ప్రాథమిక కీని ఇప్పటికే విడుదల చేశామని, దీనిపై అభ్యంతరాలను స్వీకరించనున్నట్లు సెట్ మెంబర్ సెక్రటరీ ప్రొఫెసర్ మురళీకృష్ణ తెలిపారు. అభ్యర్థులు తమ వెబ్‌సైట్‌లో హాల్‌టికెట్ నెంబర్, పుట్టిన తేదీ ఉపయోగించి, లాగిన్ అయి, అభ్యంతరాలు లేవనెత్తవచ్చని చెప్పారు. మంగళవారం మ.1గంట నుంచి గురువారం మ.1గంట వరకు ఈ అవకాశం అందుబాటులో ఉంటుందన్నారు.

### మాస్టర్స్ గేమ్స్ అసోసియేషన్ నూతన కార్యవర్గం

హైదరాబాద్, ఆట ప్రతినిధి : రాష్ట్ర మాస్టర్స్ గేమ్స్ అసోసియేషన్(ఎమ్‌జీఏటీ) కొత్త కార్యవర్గం కొలువు దీరింది. సోమవారం జరిగిన వార్షిక జనరల్ బాడీ సమావేశంలో సభ్యులను ఎన్నుకున్నారు. ఇందులో ఎమ్‌జీఏటీ అధ్యక్షుడిగా రాజేంద్రప్రసాద్, చైర్మన్‌గా బీవీఎస్ రావు, కార్యదర్శిగా రామారావు, సీనియర్ ఉపాధ్యక్షుడిగా శ్రీనివాస్, కోశాధికారిగా మోసిన్ అలీ నియమితులయ్యారు.







pnb पंजाब नैशनल बैंक పంజాబ్ నేషనల్ బ్యాంక్ | Together for the better

సర్కిల్ SASTRA, సర్కిల్ కార్యాలయం–సికింద్రాబాద్, రెండవ అంతస్తు, మహర్షి హౌస్, రోడ్ నెం. 3, బంజారా హిల్స్, హైదరాబాద్–500 034,
[ఫోన్ నెం. 040-23147032, 23147052]. [ఇ–మెయిల్: cs8313@pnb.co.in]

**స్థిరాస్తుల అమ్మకం కోసం అమ్మకం ప్రకటన**

**సెక్యూరిటి ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002లోని రూల్ 8(6)కు నిబంధనతో చదువబడే సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటి ఇంటరెస్ట్ యాక్ట్, 2002 క్రింద స్థిరాస్తుల అమ్మకం కోసం ఇ–వేలం అమ్మకం ప్రకటన.**

సెక్యూర్డ్ క్రెడిటార్‌కు తనఖా పెట్టిన/చార్జ్ చేసిన, బ్యాంక్ యొక్క అధీకృత అధికారి/సెక్యూర్డ్ క్రెడిటార్‌చే **నిర్మాణాత్మక/భౌతిక/లాంఛనప్రాయ స్వాధీనం** చేసుకున్న, దిగువ తెలిపిన స్థిరాస్తి సంబంధిత రుణగ్రహీత(లు) మరియు హామీదారుల నుండి సెక్యూర్డ్ క్రెడిటార్/బ్యాంక్‌కు బకాయివున్న మొత్తాలను రాబట్టుకొనుటకు ఇందులో దిగువ వివరించిన పట్టికలో తెలిపిన తేదీన **"ఎక్కడ ఎలా ఉన్నవి అక్కడ అలా మరియు అక్కడ ఏమున్నదో అదే "** పద్ధతిన విక్రయించబడుతుందని ముఖ్యంగా రుణగ్రహీత(లు) మరియు హామీదారు(లు)కు మరియు సాధారణ ప్రజలకు ఇందుమూలంగా తెలియజేయడమైనది. రిజర్వు ధర మరియు బయానాను సంబంధిత ఆస్తులకు ఎదురుగా దిగువ పట్టికలో తెలుపబడినవి.

**సెక్యూర్డ్ ఆస్తుల షెడ్యూల్**

| క్ర. సం. | శాఖ పేరు / ఖాతా పేరు / రుణగ్రహీత/హామీదారుల పేరు & చిరునామా | తనఖా పెట్టిన స్థిరాస్తుల వివరణ/యజమాని పేరు (ఆస్తుల తనఖాదారులు) | A) SARFESI చట్టం 2002లోని సెక్షన్ 13(2) క్రింద డిమాండ్ నోటీస్ తేది B) బకాయి మొత్తం C) SARFESI చట్టం 2002లోని సెక్షన్ 13(4) క్రింద స్వాధీనత తేది D) స్వాధీనత స్వభావం లాంఛనప్రాయ/భౌతిక/నిర్మాణాత్మక | A) రిజర్వు ధర B) బయానా C) బిడ్ పెంపుదల మొత్తం | ఇ–వేలం తేది/సమయం | సెక్యూర్డ్ క్రెడిటార్లకు తెలిసిన తాకట్టు రుణభారాల వివరాలు |
|---|---|---|---|---|---|---|
| 1 | **R.P. రోడ్ (042100)** **రుణగ్రహీత & తనఖాదారు: శ్రీ ఆనంద్ రేవణప్ప పరశెట్టి,** ఫ్లాట్ నెం. 203 & 204, ప్రీమియర్ రెసిడెన్సీ, ఇం.నెం. 1-8-339/A/1A, పాటిగడ్డ, బేగంపేట, హైదరాబాద్. | 1) హైదరాబాద్, బేగంపేట, పాటిగడ్డ వద్దగల 1075 చ.గజాల విస్తీర్ణపు ఏరియా మొత్తంలో 48 చ.గజాలు లేదా 40.12 చ.మీటర్ల విస్తీర్ణంగల భూమిలో అవిభాజ్య వాటాతోసహా 1614 చ.అడుగులు (కామన్ ఏరియాలు మరియు కార్ పార్కింగ్ కలుపుకుని) విస్తీర్ణం, మున్సిపల్ నెం. 1-8-339/1/1A (పాత నెం. 1-8-339 & 1-8-339/1/A) కలిగిన ఆవరణలో ప్రీమియర్ రెసిడెన్సీగా పిలువబడే భవనం రెండవ అంతస్తులో ఫ్లాట్ నెం. 203 యావత్తూ. **సరిహద్దులు: ఉత్తరం:** కారిడార్ & ఫ్లాట్ నెం. 204, **దక్షిణం:** ఖాళీ, **తూర్పు:** ఖాళీ, **పడమర:** ఖాళీ & ఫ్లాట్ నెం. 202. **ఆస్తి యజమాని: శ్రీ ఆనంద్ రేవణప్ప పరశెట్టి, తండ్రి లేట్ రేవణప్ప పరశెట్టి.** | A) 02.05.2022 B) రూ. 97,57,509.06 పై. + 13(2) నోటీసు ప్రకారం దానిపై భవిష్యత్ వడ్డీ + చార్జీలు మొ॥వి. C) 22.08.2022 D) లాంఛనప్రాయం | A. రూ.84,37,100/-* B. రూ.8,43,800/- C. రూ.50,000/- *ఒక నాచ్ అధికం నుండి బిడ్డింగ్ ప్రారంభమగును | 01.12.2023 ఉ॥ 11.00 గం. నుండి సా॥ 04.00 గం. వరకు *ఒక నాచ్ అధికం నుండి బిడ్డింగ్ ప్రారంభమగును | అధీకృత అధికారి అటువంటి సమాచారం కలిగి వుండలేదు. బిడ్డర్లు బిడ్డింగ్‌కు ముందు తమ స్వంత విచారణలు జరుపుకోగలరని సూచించడమైనది. |

**ఇ–వేలం అమ్మకం నియమ నిబంధనలు**

అమ్మకం సెక్యూరిటి ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002లోని నిర్దేశిత నియమ నిబంధనలకు మరియు దిగువ ఇచ్చిన తదుపరి నిబంధనలకు లోబడి ఉంటుంది.
1. ఆస్తులు **"ఎక్కడ ఎలా వున్నవి అక్కడ అలా మరియు అక్కడ ఏమున్నదో అదే పద్ధతిన** విక్రయించబడతాయి.
2. పైన ఇందులో షెడ్యూల్‌లో నిర్దిష్టపరిచిన సెక్యూర్డ్ అసెట్ల వివరాలు అధీకృత అధికారి ఉత్తమ సమాచారం మేరకు తెలుపబడినవి. కానీ అధీకృత అధికారి ఈ ప్రకటనలో ఏదేని తప్పు, తప్పుడు నివేదిక లేదా వదిలివేయడానికి సంబంధించి జవాబుదారీ కారు.
3. అమ్మకం **01-12-2023, 08-12-2023 మరియు 19-12-2023**న వెబ్‌సైట్ **http://www.mstcecommerce.com** వద్ద ఏర్పాటు చేసిన ఇ–వేలం ప్లాట్ ఫారం ద్వారా దిగువ సంతకందారుచే నిర్వహించబడును.
4. అమ్మకం సవివర నియమ నిబంధనలకు **www.pnbindia.in, www.mstcecommerce.com**లను చూడండి.

**తేది: 07-11-2023, ప్రదేశం: హైదరాబాద్** **సం/– అధీకృత అధికారి, పంజాబ్ నేషనల్ బ్యాంక్, సెక్యూర్డ్ క్రెడిటార్.**

**సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్), రూల్స్ 2002లోని రూల్ 8(6), రూల్ 9(1) నిబంధనల క్రింద 15/30 రోజుల అమ్మకం ప్రకటన**